ప్రజాశక్తి

శనివారం 1 జూలై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు, యనమలకుదురులో వినతిపత్రం సమర్పిస్తున్న వై.వెంకటేశ్వరరావు

విద్యుత్ భారాల ఉపసంహరణ

వామపక్ష నేతల డిమాండ్ : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, విజయవాడ : ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపిన భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం, ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఎఇ కార్యాలయాలు వద్ద ధర్నాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని వైఎస్‌ఆర్ విద్యుత్ సౌధా (సిపిడిసిఎల్) కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో వామపక్షాల నేతలు పాల్గొన్నారున. కార్యకర్తలు ప్ల కార్డులు చేత బూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలు, చార్జీల తగ్గింపుపై హామీ ఇచ్చి ముఖ్యమంత్రి ప్రజలను మోసగించారన్నారు. అనంతరం సిపిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) శాంతి భరత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ నాయకులు పోలారి, రామకష్ణ, ఎంసిపిఐ నాయకులు ఖాదర్ బాషా, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, పెనుగంచిప్రోలు, గంపలగూడెం, విస్సన్నపేట తదితర ప్రాంతాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. కృష్ణాజిల్లాలోని 14 మండలాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ సంస్థల కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. పెనమలూరు మండలం యనమలకుదురులో నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పులు తెచ్చుకోవడానికి కేంద్ర విధించిన షరతులన్నింటిని ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపుతోందని విమర్శించారు. వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కంకిపాడులో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఏలూరు జిల్లాలో సాగుతున్న పోలవరం పోరుకేక మహాపాదయాత్ర

నేడు కృష్ణా జిల్లాలోకి

పోలవరం పోరుకేక పాదయాత్ర

ఘన స్వాగతం పలికేందుకు విస్తృత ఏర్పాట్లు

హనుమాన్ జంక్షన్లో బహిరంగ సభ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో సాగుతున్న 'పోలవరం నిర్వాసితుల పోరుకేక' మహాపాద యాత్ర శనివారం సాయంత్రం కృష్ణాజిల్లాలోకి

(మిగతా 6లో)

శ్రద్ధాంజలి

మాకు అత్యంత ఆప్తులు, సన్నిహితులు, నిరంతరం పేద ప్రజలకోసం పనిచేస్తూ, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడిన కామ్రేడ్ లంకా కాళిదాసు గారికి నివాళులు అర్పిస్తూ... వారికివే మా అరుణాంజలులు...

కామ్రేడ్ లంకా కాళిదాసు
గుడివాడ

నీలం మురళీకృష్ణారెడ్డి
సిపిఎం సీనియర్ నాయకులు
మరియు రైతుసంఘం నాయకులు, జొన్నపాడు

డా॥ విజయకుమార్‌రెడ్డి
డా॥ శ్రీమతి గీతారెడ్డి

ఉల్లంకి నాంచారయ్య
సిపిఎం సీనియర్ నాయకులు,
వైవాక

నీలం బెంజిమెన్
ప్రముఖ న్యాయవాది,
గుడివాడ

అంకెం వెంకట్రావు

పట్నాల శాంతాచారి
శివసాయి జ్యూయలరీ వర్క్స్,
గుడివాడ

సిపిఎం పార్టీ గుడివాడ
పట్టణ కమిటీ

ఆహ్వానము

ప్రజాశక్తి

డాక్టర్స్ డే సందర్భంగా

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

మరియు

ఉచిత మెగా వైద్య శిబిరం

వేదిక : షాదీఖానా, సింగ్‌నగర్, విజయవాడ.

తేది : 1-7-2023 శనివారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు : శ్రీ ఎం.బి.నాథన్ గారు, ప్రజాశక్తి కన్వీనర్, ఉమ్మడి కృష్ణాజిల్లా.

ముఖ్య అతిథులు :

శ్రీ ఎస్.డిల్లీరావు గారు, I.A.S., జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్‌టిఆర్ జిల్లా.

శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు, I.A.S., కమిషనర్, విజయవాడ నగరపాలక సంస్థ

అతిథులు :

శ్రీ డాక్టర్ జి.సమరం గారు, I.M.A. పూర్వ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు

శ్రీ డాక్టర్ మాకినేని కిరణ్ గారు, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్.

శ్రీ సిహెచ్. బాబూరావు గారు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.

శ్రీ డి.వి.కృష్ణ గారు, సిపిఐ(ఎం) ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి

శ్రీ వై. అచ్యుతరావు గారు, చీఫ్ జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

శ్రీ వై.తిరుపాల్‌రెడ్డి గారు, జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్టు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అక్రమంగా మత్తు పదార్థాలను విక్రయిస్తున్న కొండపల్లికి చెందిన రాకేష్(21)ను ఇబ్రహీం పట్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాజేష్‌తో సంబంధం ఉన్న మరో 5గురు గంజాయి రవాణాదారులను త్వరలోనే పట్టుకుంటామని ఏసిపి హనుమంతరావు తెలిపారు. విజయవాడ పశ్చిమ డివిజన్ ఎసిపి కె హనుమంతరావు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈనెల29న ఇబ్రహీంపట్నం సిఐ శ్రీను ఎస్‌ఐ పాపారావులకు వచ్చిన సమాచారం ప్రకారం బికాలనీలోగల ముస్లిం సమాధుల వద్ద గంజాయి కలిగిన రాకేష్ పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అరెస్టు చేశామన్నారు. గతంలో ఇదే కేసులో రాకేష్ ముద్దాయిగా ఉన్నాడన్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా లేదా అసాంఘిక కార్యకలపాల సమాచారం తెలిస్తే దగ్గరలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు గాని డయల్100 కు ఫోన్‌చేసి తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు తెలియజేశారు.

చిల్లకల్లు ఎస్‌ఐగా కృష్ణబాబు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు సబ్ ఇన్స్పెక్టర్ గా వండ్రంగి కృష్ణబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభానుని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

మంచినీటి పైపులైను పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని దుందిరాలపాడు గ్రామానికి జలజీవన్ మిషన్ కింద 27 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆ గ్రామ సర్పంచ్ బంక బాబురావు తెలిపారు. శుక్రవారం శివారు గ్రామమైన మల్లెంపాడు బీసీ కాలనీలో మంచినీటికి అవసరమైన బోరుబావితోపాటు పైపులైను పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఈ పనులతో ఈ ప్రాంత ప్రజలకు మంచినీటి సౌకర్యం సంతప్తిగా ఉంటుందని బాబురావు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ తాళ్లూరు వెంకటరవమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు స్మైల్ వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం పాత్రికేయులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ పక్కన గల స్మైల్ వైద్యశాలలో వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ ఈశ్వర్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ అవినాష్, డాక్టర్ త్రిలోక్ రావు, డాక్టర్ పి రేష్మ, ప్రియాంక లు పాత్రికేయులకు వారి కుటుంబ సభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టిఏల్ ఎన్ ఆచార్యులు, ఏపీడబ్ల్యూజే జాతీయ నేత ముత్యాల సైదేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు కట్ట గురవయ్య, అల్లి రవిచంద్, సోమోజు శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, విజయ పాల్, కె ఆనంద్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ప్రవేయిట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ భూషణం, కె భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నంలో గల పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం పోలీసులు నాయకులు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం కమీషనర్ కార్యాలయంలో సూపర్‌డెంట్‌కు వినతి పత్రం అందజేశారు. పిడియస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శులు రాజేష్ కాకినాని పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు రాంబాబు వీరేంద్రప్రసాద్ రమణ రంగస్వామి వినోద్ క్రాంతి పాల్గొన్నారు.

అంగన్వాడీలలో కల్తీ పాలు పంపిణీ

- భయాందోళనలో గర్భిణులు, బాలింతలు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు ఆరు నెలలు నుండి ఏడు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పౌష్టికాహారంగా అందజేస్తున్న పాలు కల్తీగా మారాయని పలువురు బాలింతలు గర్భిణీ స్త్రీలు ఆరోపిస్తున్నారు. ఈ పాలు పాల ప్యాకెట్లనుండి గిన్నెలో పోసే సమయంలో బంకగా మారిపోతున్నాయని మరికొన్ని ప్యాకెట్లు పాలు కాగ బెట్టిన తరువాత విరిగిపోతున్నాయని, ఇలాంటి పాలను తాగితే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు లేనిపోని ఆరోగ్య సమస్యలు రావచ్చని అంటున్నారు. అధికారులు పౌష్టిక ఆహారంగా అందించే పాలను స్వచ్ఛమైన విగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు. మండలంలోని చైతన్య నగర్ తండా కీ చెందిన ఓ బాలింత శుక్రవారం అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి తనకు రావాల్సిన పౌష్టికాహారంలో భాగంగా పాల ప్యాకెట్ను తెచ్చి చింపి గిన్నెలో పోయడానికి ప్రయత్నించగా ఆ పాలు బంకలా, జిగురులా ఉన్నాయి. అధికారులు ఇకనైనా అంగన్వాడికి కేంద్రాలకు సరఫరా చేసే పాల ప్యాకెట్లు నాణ్యమైనవిలా ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆర్‌ఎంపిల వినతి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని నియోజకవర్గ ఆర్ఎంపీలు(గ్రామీణ వైద్యులు) కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం అరుణ్ కుమార్ ని ఆర్ఎంపీలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీలు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో ఆర్ఎంపీల అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, జీవో 429 ను కొనసాగించేలా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు (గ్రామీణ వైద్యులు) అసోసియేషన్ భవన నిర్మాణ కోసం అనువైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, భవన నిర్మాణానికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్ఎంపీలకు, పీఎంపీలకు తగిన గుర్తింపు ఇచ్చేందుకు ప్రభుత్వం తరపున చర్యలు చేపట్టేలా, ఆర్ఎంపీల శిక్షణ తరగతులను కొనసాగించేలా, ఆర్ఎంపీలకు గ్రామీణ వైద్యులుగా అవకాశం కల్పించేలా ఆర్ఎంపీల సమస్యలను ప్రభుత్వం దష్టికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల రాష్ట్ర కార్యదర్శి జైలుద్దీన్, జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి మోహన్ రావు, నందిగామ అధ్యక్షులు నాగేశ్వరరావు, కంచికచర్ల అధ్యక్షులు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న ఎంఎల్‌ఎ రక్షణనిధి

వినగడపలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి-గంపలగూడెం: పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరిగితే ప్రతిపక్షాలకు బాధ కలుగుతుందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. శుక్రవారం వినగడపలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం జగన్ మోహన్ రెడ్డి పేదలకు విద్యా, వైద్యం తో పాటు అనేక సంక్షేమ ఫలాలు పేదలకు అందిస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వ లేకపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో దాదాపు 60 పక్క గహాలు కావాలంటూ నాయకులు కోరారు. ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కే శామ్యూల్, సర్పంచ్ చెమట ఉమాదేవి, ఉప సర్పంచ్ ఎం నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ గాంధీ సెంటర్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ- పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో మాట్లాడి, మార్కెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వయం సమద్ధి సాధన కోసం పూర్తిగా డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలే యజమానులుగా తీర్చిదిద్దిన జగనన్న ఆసరా మహిళా మార్ట్ లు ,అర్బన్ మార్కెట్ ల ఏర్పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, పట్టణ పార్టీ అధ్యక్షులు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి పాల్గొన్నారు.

బడిపిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలి

కళ్లకు గంతలతో గాంధీ నాగరాజన్ నిరాహార దీక్ష

ప్రజాశక్తి - భవానీపురం

మంత్రులు, అధికారులు తినే బియ్యంతోనే బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెట్టాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఊర్మిళా నగర్‌లోని గాంధీ ట్రస్ట్ ఆశ్రమంలో ఆయన కళ్ళకు గంతలతో ఈ మేరకు డిమాండ్ చేస్తూ ఒక రోజు నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ విలేకరులతో మాట్లాడుతూ బడి పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనం దారుణంగా ఉంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని మంత్రులు గాని, అధికారులు గానీ తినగలరా అంటూ ప్రశ్నించారు. నాణ్యమైన సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాటి వరకు తాను కూడా రేషన్ బియ్యం తింటానని చెప్పారు. పనికి ఆహార పథకం దారి మళ్లుతోందని, ఆ పనులు కూడా చిన్నపిల్లలతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ దేశం ట్రస్టు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి. భారతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ చేస్తున్న బలివాడ శివకుమార్ పట్నాయక్ తదితరులు

నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్ : పేద శిష్టకరణం విద్యార్థులకు కృష్ణాజిల్లా శిష్టకరణం అసోసియేషన్ అధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం దీప్తిమహంతి వరప్రసాద్, బలివాడ శివకుమార్ పట్నాయక్ సహకారంతో పుస్తకాలను పంపిణీ చేశారు. గుమ్మ ఉమా శంకర్ పట్నాయక్ మాట్లాడుతు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని తలపెడతామని చెప్పారు. బలివాడ శివకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ మన కమ్యూనిటీలో ఉన్నతస్థితిలో ఉన్నటువంటి బంధువుల సహకరిస్తే ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేయడానికి కష్ణాజిల్లా తరుపున ఇంకొన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ కుల అభివద్ధికి పాటుపడతామని చెప్పారు. ఈ సందర్భంగా దీప్తి మహంతి వరప్రసాద్ మాట్లాడుతూ మన కుల బంధువులకు ఇలాంటి సేవ చేయడం చాలా ఆనందమని అన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-విజయవాడ: నిందితుడిపై కేసు రుజువు కావడంతో పది సంవత్సరాలుజైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. నగరంలోని టుటౌన్ పోలీస్టేషన్‌లో నమోదు అయిన కేసునెంబర్ 706/2021 సెక్షన్ 307 ఐపిసి కేసులో నిందితుడయిన స్థానిక చిట్టినగర్‌కు చెందిన సంగంరెడ్డి తనూజ్ (పాన్‌పరాగ్)పై నేరం రుజువైంది. దీంతో 12వ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి పి భాస్కరరావు నిందితుడికి పది సంవత్సరాల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈకేసుకు సంబంధించి ఫిర్యాది టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.ఎల్.రావు నగర్ ఏరియాలో నివసిస్తున్నాడు. ఇతను దగ్గరలోని చికెన్ షాప్ లో పనిచేస్తున్నాడు. ప్రతి రోజు లాగానే 2021 సెప్టెంబర్ 26 మధ్యాహ్నం సమయంలో షాప్‌లో పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో లౌక్య బార్ సమీపంలో తన పాత మిత్రుడైన సంగంరెడ్డి తనూజ్ ఏ పాన్ పరాగ్ కలిసి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడుగగా, బాధితుడు లేవని చెప్పాడు. దీంతో తనూజ్ కోపంతో గతంలో నేను ఇప్పిస్తే తాగావ్... ఇప్పుడు నేను అడిగితే లేవు అంటావా నిన్ను చంపుతాను అని పక్కనే వున్న కర్రతో తలపై బలంగా కొట్టాడు. తలకు రక్తగాయం అయ్యి సహ కోల్పోయాడు. అనంతరం ఫిర్యాది సహలోకి వచ్చిన తరువాత టూటౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఉద్దేశ పూర్వకంగా తనను చంపాలని ప్రయత్నించిన సంగంరెడ్డి తనూజ్ ఏ పాన్ పరాగ్ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశాడు. నేరం రుజువు కావడంతో నిందితుడికి కోర్టు జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా)

శనివారం నుండి ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జులై ఒకటో తేదీన జిల్లాలోని 38 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష శిబిరాలు జరుగుతాయన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధికి దూరం కాకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కొన్ని ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకం లబ్ధి పొందని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చన్నారు. శిబిరంలో రిజిస్ట్రేషన్ డెస్క్ వద్ద టోకెన్ నెంబర్ చూపాల్సి ఉంటుందన్నారు. శిబిరం జరిగే రోజున గ్రామ వార్డు వాలంటీర్లు వారి పరిధిలో గల పౌరులకు సంబంధించిన పత్రాలను శిబిరానికి తీసుకుని వస్తారన్నారు.

ఎన్‌టిటిఐఎఫ్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గన్నవరం

ఎన్‌టిటిఐఎఫ్ గన్నవరంలో మూడు సంవత్సరాల డిప్లొమా ఇన్ టూల్ ఇంజనీరింగ్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులకు వారి తల్లి తండ్రుల సమక్షంలో ఆత్కూరు స్కూల్ హెడ్మాస్టర్ కె వి బి కె సుధాకర్, ఎన్ టి టి ఎఫ్ ప్రిన్సిపాల్ మహీధర్ ఆఫర్ లెటర్లను అందచేశారు. తల్లితండ్రులు ఎన్‌టిటిఎఫ్‌లో వారి పిల్లలను చేర్పించినందుకు పిల్లలకు చక్కని క్రమశిక్షణ, వృత్తి విద్యలో శిక్షణ ఇప్పించి ఇంకా ఫలితాలు రాక ముందే విద్యార్థులు ఉద్యోగంలో చేరుతున్నందుకు వారి సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు, పద్మజ, శ్రీనివాస్, మేనేజర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి -పెదపారుపూడి

పశువులు, గొర్రెలు, మేకల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి, జగనన్న సురక్ష మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎ.ఎస్.ఎ. దివాకర్ పశుపోషకులకు సూచించారు. మండలంలోని వెంట్రప్రగడ, యలమర్రు, పెదపారుపూడి గ్రామాలలో పశు వైద్య శాలలలోని రికార్డులను, నమోదు కేసులను జిల్లా ౦ డాక్టర్ ఏ ఎస్ ఏ దివాకర్ శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెదపారుపూడి పశు వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు గురక వ్యాధి, గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి, చిటుక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే వైయస్సార్ పశు బీమా పథకంలో తెలుపు రేషన్ కార్డు ఉన్న పశు పోషకులు రూ. 500లు, మిగిలిన పశుపోషకులు రూ. 1,000లు చెల్లించి మూడు సంవత్సరముల వరకు బీమా పథకం వర్తింప చేసుకోవచ్చని తెలిపారు. ప్రాణ నష్టం జరిగితే ఒక్కొక్క పశువుకు రూ. 30,000లు ప్రభుత్వం బీమాగా పశుపోషకులకు అందిస్తుందని అన్నారు. పశు వులకు పచ్చ మేత కోసం పశుగ్రాస విత్తనాలు రైతు భరోసా కేంద్రం ద్వారా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి డాక్టర్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వాసవి క్లబ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో మండలంలోని వెణుతురు మిల్లి ఎంపీయుపి స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ శుక్రవారం ఉచితంగా అందజేశారు. కొల్లిపర సత్యనారాయణరావు సత్యవతి మనవడు కొల్లిపర సత్య వెంకటేష్ బిడిఎస్ జ్ఞాపకార్థం కొల్లిపర్ల పార్థసారథి నాగేశ్వరరావు సహకారంతో రూ.15 వేలు విలువగల నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, బలపాలను ఒక సంవత్సరానికి సరిపడా స్టేషనరీని ఎంపీయుపి స్కూల్, అంగన్వాడీ కేంద్రాల వద్ద ఎంఇఓ జి.గోపాలరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, జోన్ ఛైర్మన్ బీజేవి మురళీకృష్ణ, క్లబ్ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ, వైస్ ప్రెసిడెంట్ కొత్త వెంకట కుటుంబరావు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

అదుపులోనే శాంతిభద్రతలు : డిఐజి

ప్రజాశక్తి-గన్నవరం

సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం గన్నవరం పోలీస్ స్టేషన్, డిఎస్పి కార్యాలయాన్ని ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా పరిశీలించారు. అనంతరం

స్వాగతం పలుకున్న పోలీసు అధికారులు

ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అశోక్ కుమార్ మాట్లాడారు. గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మేజర్ క్రైమ్ ఏమీ లేవన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి హత్యలు చేయటం, అసాంఘిక కార్యకలాలకు పాల్పడటం తప్ప స్వతహాగా గన్నవరం క్రైమ్ రేట్ తక్కువని తెలిపారు. గన్నవరంలో విమానాశ్రయం ఉండటంతో విఐపి మూమెంట్స్, వి వి ఐ పి మూమెంట్స్ కొంత ప్రయాణికుల సెక్యూరిటీ కోసం కొంతమంది పోలీసులు ఇక్కడ ఉంటున్నారన్నారు. గతంలో గన్నవరం పోలీస్ స్టేషన్‌కు క్వార్టర్స్ ఉండేదన్నారు. అది శిథిలావస్థలో చేరడంతో పడగొట్టి వెల్ఫేర్ నుంచి నిధులు తీసుకుని షాపింగ్ కాంప్లెక్స్ లాంటివి పోలీస్ శాఖకు కొంతమేరకు నిధులు వచ్చేటట్లు చూస్తామని చెప్పారు. శాంతి భద్రత పరిరక్షణ విషయంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించినట్లు చెప్పారు. ముందుగా గన్నవరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డ్స్ మొత్తాన్ని క్షుణంగా ఆయన పరిశీలించారు. అనంతరం గన్నవరం పోలీస్ స్టేషన్‌లోని సీఐ పి కనకారావు, సిబ్బందిని అభినందించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును అభినందించి అవార్డు, రివార్డులు ప్రకటించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారనిచ్చారని అభినందించారు. రాబోయే కాలంలో కూడా ఇదే పనితీరును కనపరచాలని కోరారు.

15న ఎంఎల్ఎలకు సామూహిక రాయబారాలు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా)

వైయస్సార్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఒక్కటీ పరిష్కారించలేదని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి

మాట్లాడుతున్న పిల్లి నరసింహారావు

ఈనెల 15వ తేదీన జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలకు సామూహిక రాయబారాలు ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఆర్ నరసింహారావు భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సి.ఐ.టి.యు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం దిగిరాకపోతే భవిష్యత్ కార్యక్రమం ప్రకటిస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికుల అన్ని రకాల పథకాలను సంక్షేమ బోర్డు ద్వారానే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనివల్ల నిర్మాణ రంగ కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన పునః సమీక్షించి సంక్షేమ బోర్డులో పెండింగ్ క్లైములను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. సురేష్ ,కె.వి. గోపాల్ రావు ,జిల్లా గౌరవ అధ్యక్షులు చౌటపల్లి .రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ ,పెన్షన్, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ ఈ నెల 10, 11 తారీకులలో 36 గంటలు (పగలు రాత్రి) జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అందరూ విధులు నిలిపివేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మచిలీపట్నం తాళ్లపాలెం సెక్టార్ వద్ద అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో యూనియన్ నిర్వహించిన పోరాట ఫలితంగా 2018 లో అంగన్వాడీ వర్కర్లకు రూ. 1500, హెల్పర్లకు రూ. 750, మినీవర్కర్ కు రూ. 1250 వేతనాలు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటికి ఆచరణకు నోచుకోలేదన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్ట ప్రకారం గ్రాట్యుటీకి అర్హులని సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్ జయరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అయినా అంగన్వాడిల సమస్యల పరిష్కారించలేదని, ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్‌లు కుదించడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాలు వల్ల పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయని పెరుగుతూనే ఉన్నాయని ధరలకు అనుగుణంగా వేతనాలు నయా పైసా పెంచకపోవడంతో చాలీచాలని వేతనాలతో అంగన్‌వాడీలు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఇస్మాయిల్

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎండి ఇస్మాయిల్ ఎన్నికయ్యారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో లయన్ పిఎం జెఫ్ నూకల వెంకట సాంబశివరావు పర్యవేక్షణలో 2023-2024 సంవత్సరానికి నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో కార్యదర్శిగా నల్లా శ్రీనివాసరావు, కోశాధికారిగా పూర్ణ కిషోర్తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ ఎ.సి.రామసత్యకిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో టి.హనుమంతరావు, ఆర్. సుధాకర్, డి.గణేశ్, ఎన్.రాంబాబు, సీహెచ్‌వీ కుటుంబరాజు, కె.బాలకోటి, వి.కృష్ణప్రసాద్, వి.ఎస్ఎన్ ప్రసాద్, కె.సూర్య తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఈనెల రెండోవారంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు సత్యకిషోర్ తెలిపారు.

గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి చల్లపల్లి

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రమేష్ బాబు గ్రామంలో 250 ఇళ్లకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వానికి అండగా నిలిస్తే మరింత సంక్షేమం అందించేందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ మండల ఇంచార్జీ ఇంకొల్లు శేషగిరిరావు, సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, వక్కలగడ్డ, నడకుదురు సర్పంచ్లు వల్లూరు ఉమా, గొరిపర్తి సురేష్ బాబు, పీఏసీఎస్ చైర్మన్లు శీరం వెంకట సత్యన్నారాయణ (నాని), అరజా శశివశంకర్, పాగోలు నాగ సీతారామారావు (ఫణి), పార్టీ నాయకులు బొందలపాటి లక్ష్మి వెనిగళ్ల తారక జగదీష్, మటా రాష్ కొల్లూరి ముద్దుకృష్ణ, మోదుమూడి కుటుంబరావు, మదాల వీరాస్వామి, కుందేటి కోటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి కొండలు, జేసీఎస్ మండల కన్వీనర్ యద్ల జగదీష్,. చలం. గంగాధర్, పీఆర్ ఏఈ బొప్పన శ్రీనివాసరావు, హౌసింగ్ పీఈ అరుణ కుమారి, ఈటలరీ ఆశోక్. పంచాయతీ ఈఓ ఆకుల సాంబోవరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శాకంబరి ఉత్సవాలకు కూరగాయలు

ఉయ్యూరు: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చినఓగిరాల రైతుల ఆధ్వర్యంలో మూడు టన్నుల కూరగాయలు శుక్రవారం అందజేశారు. అమ్మవారికి శాకంబరి ఉత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన కూరగాయలను పొలాల్లో పండించిన వాటికి తోడు ఇతర దాతల సహకారంతో ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన ఇతర కూరగాయలను పూడి శివాజీ ఆధ్వర్యంలో పంపించారు. కూరగాయల వ్యానుకు రైతులు ఏసుబాబు, నరసారెడ్డి, శంకర్, పాలడుగు వీరప్రసాద్, దిలీప్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

గృహ నిర్బంధం దారుణం

బంటుమిల్లి: రైతు సమస్యలపై, అఖిలపక్ష రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే అఖిలపక్ష రైతు సమావేశానికి వెళ్లకుండా రైతు నాయకులను గృహ నిర్బంధం చేయడం దారుణమని అఖిలపక్ష రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బొల్లా వెంకన్న ఖండించారు. పంటలు దెబ్బతిని నష్ట పోయిన రైతులను ఆర్థిక సహాయం చేయాలని కోరడానికి ఏర్పాటు చేసిన అఖిల పక్ష రైతు సమావేశానికి రైతులు వెళ్లకుండా అడ్డుకోవడం, నాయకులను గృహ నిర్బంధంలో ఉంచటం దారుణమని ఖండించారు.

ఉద్యాన పంటల సాగు లాభదాయకం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఉద్యానవన పంటల సాగు రైతులకు లాబాదాయకంగా ఉంటుందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆ పంటలను సాగుచేయాలని మచిలీపట్నం మండల ఉద్యానశాఖ అధికారిణి ఎన్.మానస సూచించారు. మచిలీపట్నం మండలంలోని ఉద్యాన పంటలను సాగుచేసే పలు గ్రామాలను శుక్రవారం ఆమె సందర్శించారు. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగునకు ఇస్తున్న ప్రోత్సాహాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

● గజ్జ నెమలయ్య, ప్రగతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహకులు

ప్రజాశక్తి- వత్సవాయి : వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రగతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు గజ్జ నెమలయ్య అన్నారు. వైద్య రంగంలో ఆరోగ్యపరమైన పోటీ చాలా అవసరమని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ వైద్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిత్యం ప్రజలు తీసుకునే ఆహారంలో పోషక విలువలకు బదులుగా రోగాలు వ్యాపించే రసాయనాలే ఉన్నాయని పేర్కొన్నారు. నూడిల్స్, పిజ్జాలే, బర్గర్లు,ఎగ్ ఫ్రైడ్ రైస్, నిల్వ ఉంచిన నూనె పదార్థాలు అనారోగ్యానికి దారితీస్తాయని తెలిపారు.

కలుషిత ఆహారం తినొద్దు

● నన్నేబోయిన కృష్ణ, ఆర్ఎంపి వైద్యులు, ఎంపిహెచ్‌డబ్ల్యు మేల్ నర్సింగ్

ప్రజాశక్తి-వత్సవాయి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కన్నెవీడు ఆర్ఎంపీ వైద్యులు నన్నే బోయిన కష్ణ తెలిపారు. వర్షాకాలంలో వైరల్ ఫీవర్, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, లూజు విరోచనాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కాచి చల్లార్చిన నీటిని రాగాలని తెలిపారు. వేడివేడి పదార్థాలను తీసుకోవాలని అన్నారు. మలేరియా వ్యాధులు రాకుండా పారిశుధ్యం పాటించాలని కోరారు. కలుషితమైన ఆహారం తినడం వల్ల గ్యాస్ ట్రబుల్ వస్తుందన్నారు జింక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ తినకూడదని తెలిపారు.

వ్యాధులు పట్ల అప్రమత్తత అవసరం

● కామినేని భూపాలరావు, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి-వత్సవాయి : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, మలేరియా, వైరల్ ఫీవర్, అతి సారా, డెంగ్యూ లాంటి వ్యాధులు ద్వారా ముంపు పొంచి ఉందని ప్రజలు వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని స్వాతి డయాగ్నస్టిక్ డిజిటల్ ఎక్సరే స్కానింగ్ అండ్ ల్యాబ్ అధినేత జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి కామినేని భూపాలరావు తెలిపారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు విపరీతమైన ఎండలతో ప్రజలు అల్లాడిపోయారని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలో దోమలు విస్తరిస్తున్నాయన్నారు. దోమలతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గునియా, వ్యాధుల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇళ్ల మధ్య చెత్త సేదరాన్ని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని అన్నారు.

షుగర్, బిపిలతో జాగ్రత్తగా ఉండాలి

● కూరపాటి శిరీష్, ఆర్ఎంపీ వైద్యులు



ప్రజాశక్తి-వత్సవాయి : గ్రామాల్లో ప్రజలు బీపీ షుగర్‌తో బాధపడుతున్నారని, ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూరపాటి సీతారామ ప్రజా వైద్యశాల నిర్వాహకులు ఆర్.ఎం.పి కూరపాటి శిరీష్ అన్నారు. వత్సవాయిలో ఆయన ప్రజాశక్తితో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారని అన్నారు. ప్రతి వ్యక్తి పోషకాహారం తీసుకోవాలని అన్నారు. డయాబెటిస్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బయట చల్లార్చిన తినుబండారాలు తినకూడదని వేడివేడి పదార్థాలను శుభ్రమైన ప్లేట్లో తినాలని అన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎంఈఓకి వినతిపత్రం అందజేస్తున్న సుప్రజ, మధ్యాహ్న భోజన కార్మికులు

ప్రజాశక్తి-నందిగామ : మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులకు కనీస వేతనాలు పెంచి 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలని ఏపీ మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు)ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సాయంత్రం నందిగామ మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం నందిగామ మండల విద్యాశాఖ అధికారి ఎం. పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ సుప్రజ మాట్లాడుతూ ఏజెన్సీ కార్మికులకు కనీస మెనూ చార్జీలు 20 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని అన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించి అగ్ని ప్రమాదానికి గురైన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు లేవని తక్షణమే ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, నందిగామ మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మిక యూనియన్ అధ్యక్షురాలు ఆదురు సుశీల , కార్యదర్శి తులసమ్మ, కార్మిక నాయకులు నాగమల్లేశ్వరరావు, హనుమంతరావు , సరస్వతి, విజేత, నాగేంద్ర, పుల్లమ్మ, వెంకటేశ్వర్లు, తులసమ్మ, కోయిల నాగేంద్రమ్మ, వెంకట్ రావమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

నేటి నుండి దుర్గగుడిలో శాకాంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై కొలువైవున్న దుర్గగుడిలో జూలై 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ శాకాంబరీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీ శాకంబరీ దేవి ఉత్సవాలలో భాగంగామహామండపం ఆరవ అంతస్తు నందు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, అమ్మవారి శాకంబరీ దేవి ఉత్సవ ఏర్పాట్ల పనులను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కష్ణ, కేసరి నాగమణి, వైదిక సిబ్బంది, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, సహాయ కార్యనిర్వాహనాధికారి పి. చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ

దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయ కమిషనర్ మరియు సెక్రటరీ ఎస్.సత్యనారాయణ శుక్రవారం ఆలయానికి విచ్చేయగా ఆలయ అధికారులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు వీరికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. దేవస్థానం నందు రేపటి నుండి మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించు అమ్మవారి శాకాంబరీ దేవి ఉత్సవాల గురించి కమిషనర్‌కి ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ వివరించారు.

62 గ్రాముల బంగారు హారం విరాళం

దుర్గమ్మ దేవాలయానికి తాడేపల్లికి చెందిన వింద్యా వర్షిణి, సాయి సహస్ర శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 62 గ్రాములు బరువు గల బంగారు మామిడి పిందెల హారాన్ని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని శుక్రవారం కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుంబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం ట్రస్ట్ బోర్డు చైర్మన్ శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఆడపిల్లల పెంపకంలో అలసత్వం తగదు

విజయవాడ : పురుషులతో సమానంగా మహిళలు కూడా చదువు సంధ్యల్లో, ఉద్యోగ వ్యాపార విధినిర్వహణల్లో పాల్గొంటూ పురోభివద్ధి సాధిస్తున్నారని స్త్రీల సంబంధిత వ్యాధుల నిపుణులు డాక్టర్ కొల్లి రమాదేవి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆడపిల్ల అంటే ఆడపిల్లేగాని ఈడపిల్ల కాదన్న అభిప్రాయం మాత్రం మారలేదన్నారు. అందుకే ముఖ్యంగా గ్రామీణ మహిళలు అభివద్ధికి ఇంకా దూరంగానే ఉండిపోతున్నారన్నారు. ఆడపిల్లగా పుట్టినప్పట్నుంచి ఆఖరి నిమిషం వరకూ ఆమె ఎదుర్కొనే శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక జీవన విధానం, కుటుంబ ఆర్థిక వ్యవహార సంబంధిత సమస్యలు మహిళకూ మహిళకూ మధ్య వైరుధ్యంగా అనిపించినప్పటికీ సమస్యాత్మకంగా పరిశీలిస్తే మూలం మాత్రం ఒక్కటే ఆడపిల్ల పెంపకంలో తల్లిదండ్రుల అలసత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఆడబిడ్డ పుట్టినప్పట్నుంచి సరైన జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్లో ఆమె ఎదుర్కోబోయే అనేకానేక శారీరక మానసిక ఆరోగ్య సమస్యల్నుంచీ సమాజంలో ఎదురయ్యే వివిధ రకాలైన ఒత్తిడుల నుంచీ కుటుంబ సభ్యులు అభిమానం ముసుగులో చూపించే ఆరళ్ళ నుంచీ సులభంగా అధిగమించవచ్చన్నారు. చిన్నతనంలో ఆడ మగ పిల్లల మధ్య పెంపకంలో చూపించే వ్యత్యాసం ఆమెను జీవితాంతం శారీరక మానసిక రుగ్మ తలకు గురి చేస్తోందన్నారు. విలువలతో కూడిన ప్రేమాభిమానాలతో ఆడబిడ్డను పెంచగలిగితే బిడ్డ మంచి మానసిక శారీరక ఆరోగ్యంతో ఎదుగుతుందన్నారు. అలాగే చిన్న వయసులో పౌష్టికాహారం అందించడం అత్యవసరం అన్నారు. ఎందుకంటే ఈ వయసులోనే అంటే మొదటి పది సంవత్సరాల వయసు వరకూ మనం తీసుకునే ఆహార జాగ్రత్తలే ఆమె 70 సంవత్సరాల ఆరోగ్యానికి పునాదిగా చెప్పవచ్చన్నారు.

'డయల్ యువర్ సిపి'కి 8 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ : చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా ఆయా పోలీస్టేషన్ల ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమాన్ని ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలియజేశారు. అందిన పిర్యాదుల్లో ఎక్కువుగా ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు, స్థలం తగాదాలు తదితర ఎనిమిది కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో , ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా చర్యలుతీసుకోవాలని సిపి ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేసుకోవడానికి, పోలిసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని సిపి అన్నారు.

నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినొద్దు

● సయ్యద్ అల్లావుద్దీన్, మెగా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రొప్రైటర్, అండ్ ఆర్ఎంపీ వైద్యులు

ప్రజాశక్తి-వత్సవాయి : నిల్వ ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు ఫ్రిజ్లో ఉంచుకొని తిన్నట్లయితే బ్యాక్టీరియా సోకి అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని మెగా మెడికల్ అండ్ జనరల్ స్టోర్, ప్రతినిధి ఆర్ఎంపీ వైద్యులు సయ్యద్ అల్లావుద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బయటకు వెళ్లి ఇంటికి వచ్చినప్పుడు ప్రతిఒక్కరూ కాళ్లు చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కున్నట్లయితే అనారోగ్యాలకు గురికాకుండా ఉంటారని తెలిపారు. ఇంటి ముందు డ్రైనేజీల్లో మురికి నీరు నిలవ ఉన్నట్లయితే ఆ మురికి నీటిని బయటికి పంపించుకోవాలని పేర్కొన్నారు. నీరు నిల్వ ఉన్న చోట కిరోసిన్ చల్లుకుంటే దోమలు, గుడ్లు, చనిపోతాయని, దోమల విస్తరించకుండా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి చేతి వేళ్ళ గోళ్ళు కూడా తీసుకోవాలని లేనిపక్షంలో గోలల్లో మట్టి చేరి బ్యాక్టీరియా వ్యాప్తి చెంది అవి నోటి ద్వారా కడుపులోకి చేరి అనారోగ్యానికి గురి చేస్తాయని అన్నారు.

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

● సత్తి భాస్కరరావు, ఆర్ఎంపి వైద్యులు

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రస్తుతం వర్షాకాలం అయినందున తరచూ వచ్చే వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కలుషిత నీటిని తాగరాదని మక్కపేట ఆర్ఎంపీ వైద్యులు సత్తి భాస్కరరావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ప్రత్యేకంగా మాట్లాడుతూ సీజన్లో వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలుషిత నీటిని తాగటం వల్ల డయేరియా, వాంతులు, అతిసార, విరోచనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. జింక్ ఫుడ్ తీసుకోవడం వల్ల గ్యాస్ ట్రబుల్ వస్తుందన్నారు. చల్లారిపోయిన తినుబండారాలు తినకూడదని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

● గగ్గిళ్ళ శ్రీనివాసరావు, ఆర్ఎంపి వైద్యులు, వేమవరం

ప్రజాశక్తి-వత్సవాయి : మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని, పరిసరాల శుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వేమవరం ఆర్ఎంపీ వైద్యులు గగ్గిళ్ళ శ్రీనివాసరావు అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం అయినందున వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయని పేర్కొన్నారు. నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, కామెర్లు వంటి వ్యాధుల నీటి కాలుష్యం వల్లే సంభవిస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదని, అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఖాళీ టైర్లు, కొట్టి పడేసిన కొబ్బరి బొండాల్లో, పెరట్లో, నీరు నిల్వ ఉన్న చోట దోమల విస్తరిస్తాయని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చెప్పారు. శుక్రవారం గుంటూరు, ఉమ్మడి కృష్ణాజిల్లాల రైతు విభాగం ఇన్‌ఛార్జి కడవకొల్లు

కాలువలో నీటికి పూజచేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

నరసింహారావుతో కలిసి కృష్ణా జలాలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద దిగువ మండలాలైన అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక మండలాలకు తాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ గతేడాది కన్నా ఈ సంవత్సరం పది రోజులు ముందే దివిసీమకు నీటిని విడుదల చేశామన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. వారు చేస్తున్న విమర్శలు రాష్ట్రంలో ప్రజలు కానీ, రైతాంగం కానీ నమ్మే స్థితిలో లేరన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా, రైతు అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఇఇ కృష్ణారావు, డిఇ ఆర్.రవి కిరణ్, ఎఇలు పులిగడ్డ వెంకటేశ్వరరావు, విజయ్ కుమార్, రవితేజ, జనార్ధన్, జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, గాజుల జయ గోపాల్, రైతులు పాల్గొన్నారు

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఘంటసాల

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు కోరారు. జగనన్న సురక్షపై ఘంటసాలపాలెంలో శుక్రవారం వాలంటీర్లకు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నెల రోజుల పాటు ఉచితంగా అందిస్తున్న 11 రకాల సేవలు సద్వినియోగం చేసుకునేలా తెలియజేయాలన్నారు. ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల రైతు విభాగం ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపిపి వేమూరి రజనీ కుమారి, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఏఎంసి చైర్మెన్ వేమూరి వెంకట్రావు, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఎంఎల్‌ఒ సూర్యప్రకాష్, ఎంపీటీసీ కొల్లూరి విజయ, సర్పంచ్‌లు దోనే రజని, పడమటి సీతామహాలక్ష్మి, గూడపాటి వెంకటేశ్వరరావు, గుత్తికొండ రామారావు, వైసీపీ నేతలు దోనే వెంకటేశ్వరరావు, చిట్టూరి రమేష్, పడమటి వీరకుమార్, తిరుమలశెట్టి సీతారాంబాబు, మూల్పూరి వెంకయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

11 మందికి మూడు చక్రాల స్కూటీలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ

నియోజకవర్గ పరిధిలోని 11 మంది విభిన్న ప్రతిభావంతులైన వారికి మూడు చక్రాల స్కూటీలను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. కృష్ణాజిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల,

వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన మూడు చక్రాల స్కూటీలు ఒక్కొక్కటి రూ1.3 లక్షల వ్యయం కాగా మొత్తం రూ.11.33 లక్షల ఖరీదైన స్కూటీలను అందజేశారు పూర్తిగా నూరు శాతం సబ్సిడీపై వీటిని అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ చైర్మన్ ముంతాజ్ పఠాన్, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ వైసిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పంచాయతీ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృద్వీరాజు తదితరులు పాల్గొన్నారు

జనసేన ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ

పవన్ కళ్యాణ్ వరాహి యాత్ర విజయవంతం కావాలని ఆశిస్తూ అవనిగడ్డ మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో యాత్రకు

సంఘీభావంగా ఇంటింటికి జనసేన పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పులిగడ్డలో ఇంటింటికి వెళ్లి జనసేన అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అణిచివేత వైఖరిని ప్రదర్శిస్తోందనీ, పరిపాలన వైఫల్యాలు ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుంగల నరేష్, రోహిత్ నాయుడు, గౌస్ కాటమ, తోట ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, బొప్పన భాను, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నేటి నుంచి సురక్ష శిబిరాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలో జగనన్న సురక్ష పథకం నిర్వహణపై ఈనెల 1 నుంచి 22వ తేదీ వరకు గ్రామ సచివాలయాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. ఒకటి నుండి మూడో తేదీ వరకు గుడ్లవల్లేరు సచివాలయం వద్ద, మూడో తేదీన మంగళూరు, 4న చంద్రాల, 5,6, తేదీల్లో కవుతరం, 7న కూరాడ,11న విన్నకోట, 12,13 తేదీల్లో డోకిపర్రు, 14న పింజెండ్ర, 15న శేరీ కలవపూడి, 18న పురిటిపాడు, 19న వడ్లమన్నాడు, 20న శేరీ దగ్గు మిల్లి, 21న వెలుతురు మిల్లి, 22న వేమవరం గ్రామాల్లో జరుగుతాయని తెలిపారు.

రహదారుల ఆధునీకరణకు అత్యధిక ప్రాధాన్యత

పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రంలోని రహదారులను ఆధునీకరించటానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు.

పెదపారుపూడి మండలంలోని అప్పికట్ల, చినపారపూడి, జువ్వనపూడి, పెదపారుపూడి రహదారులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆ మార్గంలో ప్రయాణించి ఆయా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరుచేస్తామన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగింపజేస్తామన్నారు. ఆయా మార్గాల్లో బస్సులు తిరిగే విధంగా, రోడ్లను అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఎలమర్రు నుంచి చినపారపూడి మీదుగా వానపాముల నుంచి దోసపాడు వరకు రహదారి అభివృద్ధి చేయటానికి రూ.13 కోట్లను వరల్డ్ బ్యాంకు మంజూరుచేసిందన్నారు. అనంతరం పెదపారుపూడి గ్రామస్తులతో మాట్లాడారు. వైయస్సార్ జలకళకు సంబంధించిన బోర్లు గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి అర్హత ఉన్న వారికి , మంజూరైన బోర్లను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నారని చెప్పారు. నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ లబ్ధిదారులు సంతోషంగా ఉంటున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు.

కండువా కప్పుతున్న చంద్రబాబునాయుడు

చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మాజీ నేత పరుచూరి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సుభాష్ చంద్రబోస్, అతని అనుచరులు తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు శుక్రవారం ఉదయం తాడేపల్లి నుంచి 100కుపైగా కార్ల ర్యాలీతో బయలుదేరి మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా తాడేపల్లి గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, యార్లగడ్డ వీరభద్రరావు, పలువురు నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు, పరుచూష్ సుభాష్ చంద్రబోస్ అభిమానులు కార్లతో మంగళగిరి వరకు భారీగా తరలివెళ్లారు. బోస్ తోపాటు మాజీ సర్పంచ్‌లు దండమూడి శివనాగేశ్వరరావు, కొండేటి ప్రసాద్. బోలెం శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి మంగళగిరి వెంకట దాస్, నేతలు సూరపనేని హనుమంతరావు, అంబటి వెంకటేశ్వరరావు, చిర్ల రామకృష్ణ, కుంపటి సుబ్బారావు, కొల్లూరి శివకుమార్, కుంపటి ఉదయ్, కనుమూరి శివ, గురువిందపల్లి రాజు, ఆరవల్లి శేషభాపయ్యతోపాటు 200 మందికిపైగా పార్టీలోకి చేరారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫాం క్లాత్ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

పేదల అవసరాలు గుర్తించి సహాయం అందిస్తున్నామని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దామెర్ల శ్రీశాంతి అన్నారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటరులో గవర్నర్ దామెర్ల శ్రీశాంతి, మెహెర్ పెయింట్స్ నిర్వాహకులు బొప్పన శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్కే నగర్ ఆధ్వర్యంలో

రేపల్లె, పెద్ద కళ్లేపల్లి ఆటో డ్రైవర్లు 90 మందికి యూనిఫాం క్లాత్ సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ సీహెచ్.చినబాబు, క్లబ్ అధ్యక్షులు ఏఎల్ఆర్ ప్రసాద్, లయన్స్ పెద్దలు ముమ్మనేని రాజకుమార్ (నానీ), నర్రా సాయిబాబు, తగిరిశ సాంబశివరావు. పరదా హరిగోపాల్. ఎస్ ఏ బాషా, కోసూరు శివాజీ, మోపిదేవి వెంకటేశ్వరరావు, కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు, సీఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా, వెనిగళ్ల వసంతరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు రావుల దావీదు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తుల బెదిరింపులను ఖండించాలి

తులసి చందుకు రక్షణ కల్పించాలి : పలు సంఘాల సంయుక్త సమావేశం డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : మతతత్వ శక్తుల నుండి స్వతంత్ర జర్నలిస్టు తులసి చందుకు రక్షణ కల్పించాలని పలు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తులసి చందుకు రక్షణ కల్పించాలని విజయవాడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం బహుజన రచయితల వేదిక, అభ్యుదయ రచయితల సంఘం, విరసం, కవులు, రచయితలు, జర్నలిస్ట్ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. సాహిత్య విమ్మకులు జి.లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రముఖ కథా రచయిత చల్లపల్లి స్వరూపరాణి, పాత్రికేయులు ఉషా, ఎస్ ద్యానీ, శాంతిశ్రీ, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిఖా ఆకాష్, మోతుకూరి అరుణ కుమార్, విరసం రాష్ట్ర కార్యదర్శి అరసవిల్లి కష్ణ తదితరులు మాట్లాడారు. గతంలో కొన్ని ప్రముఖ దినపత్రికల్లో జర్నలిస్ట్‌గా పని చేసిన తులసి చందు... తన బాధ్యతను అంతటితో ఆపకుండా సామాజిక మార్పు కోసం యు ట్యూబ్ చానెల్, ఫేస్ బుక్ ద్వారా తన అభిప్రాయాలు చెబుతూ లక్షల మంది అభిమానులను సొంతం చేసుకున్న ఘనత ఆమెదేనని అన్నారు. మత మూఢ విశ్వాసాలు, పాలక ప్రభుత్వాల ఫాసిస్టు విధానాలపై సామాజిక మాధ్యమాల వేదిక ద్వారా తన గొంతుక, గళం విప్పితే తట్టుకోలేని సంఘ్ పరివార్ వంటి మతోన్మాద శక్తులు అసహనంతో రగిలిపోతూ ఆమెకు అసభ్య సందేశాలు పంపుతూ దాడులు చేస్తామని బెదిరింపులకు దిగడాన్ని ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. మరో గౌరీ లంకేశ్ ఘటన జరగకుండా కాపాడుకునే బాధ్యత ప్రగతిశీల శక్తులు, మేధావులు, జర్నలిస్టులపై ఉందన్నారు. మతతత్వ శక్తుల బెదిరింపులను ఖండిస్తూ తులసి చందుకు సాహితీ స్రవంతి, ప్రజాశక్తి దినపత్రిక, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కూడా సంఘీభావం ప్రకటించాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత తంగిరాల సోనీ స్వాగతం పలుకగా, ప్రముఖ రచయితలు ఉషారాణి, సరికొండ నరసింహ రాజు, వైష్ణవి, విజయరావు, మందరపు హైమవతి, దివి కుమార్, షరీఫ్ తదితరులు భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడులను ఖండిస్తూ కవిత గోష్టిలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్వరూపరాణి

పెండింగ్ లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలి

కమల డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని, సర్వే మెటీరియల్ సక్రమంగా సరఫరా చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. సిఐటియు విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో రాణిగారితోటలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్ల విస్తతస్థాయి సమావేశం ఎస్.జోత్సన అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల మాట్లాడుతూ, ఆశ వర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని, 60 ఏళ్ల దాటిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని డిమండ్ చేశారు. రాజకీయ కారణాలతో ఆశ వర్కర్లను తొలగిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈసమావేశానికి సిఐటియు తూర్పు సిటీ ప్రధాన కార్యదర్శి కోటి బాబు, తూర్పు సిటీ ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీలక్ష్మి, హెచ్.శ్యామల, పి.పద్మ, భవాని, కళ్యాణి ఝాన్సీ, ఎస్తేరు రాణి, ఉష, కత్తిరాణి, దుర్గా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు. జగనన్న సురక్ష నిమిత్తం జిల్లాలో 61 గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో 42 శిబిరాల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని శిబిరాల వద్ద ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించే శిబిరాలకు చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన క్యాంప్ కార్యాలయం నుండి ఎంపిడివోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డిప్యూటీ తహశీల్దార్, తదితర శాఖల అధికారులతో గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం పలు సచివాలయాలను తనిఖీ చేశారు. అలాగే పారిశుధ్య నిర్వహణ తీరు పరిశీలించారు. నగర పాలక సంస్థ పరిధిలోని 4, 5 డివిజన్లలో నెల్సన్ మండేలా పార్కు, ఎల్‌ఐసి కాలనీ, అరుళ్ నగర్, కమ్యూనిటి హాల్‌లో గల 16, 20 వార్డు సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు.

వాచ్‌మెన్, ఆయాల పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ పాఠశాలల్లో పనిచేస్తున్న వాచ్‌మెన్, ఆయాల వేతనాలు వెంటనే చెల్లించాలని విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. విఎంసి పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఫుల్ టైం, పార్ట్ టైం, కంటింజెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న సుమారు 100 మంది వాచ్‌మెన్, ఆయాలకు ఏప్రిల్, మే, జూన్ నెలల వేతనాలు ఇంకా చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి వేతనాలు వెంటనే చెల్లించేవిధంగా నగరపాలక సంస్థ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం విఎంసి అడిషనల్ కమిషనర్ శ్యామలా దేవికి వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి వారి వేతనాలు చెల్లించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఉపాధి కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

విస్సన్నపేట : ఉపాధి హామీ పథకంలో పెండింగ్లో ఉన్న ఏడు వారాల బిల్లును వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం విస్సన్నపేట ఉపాధి హామీ పని ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు. గత ఏడు వారాలుగా ఉపాధి కార్మికులకు డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట రైతు సంఘం నాయకులు పులివల్ల ఏడుకొండలు, నక్క చిట్టిబాబు ఉపాధి హామీ మెట్లు, కార్మికులు పాల్గొన్నారు

పోలవరం మహా పాదయాత్రకు నిధి వసూలు

ప్రజాశక్తి - విజయవాడ : పోలవరం నిర్వాసితుల పోరాట మహా పాదయాత్రకు శుక్రవారం సంఘీభావ నిధి వసూలు చేశారు. కేదారేశ్వరరావుపేటలోని ప్రభాస్ కాలేజీ ఆటో కార్మికుల వద్ద సంఘీభావ నిధి వసూలు చేశారు. బిఆర్‌టిఎస్ రోడ్డులోని నండూరు ప్రసాద్ రావు భవన్‌లో ఆటో కార్మికుల సమావేశం అనంతరం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, ప్రభాస్ కాలేజీ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు అరవ అనిల్ కుమార్, షేక్ బాజీ, మహబూబ్ బాషా, షేక్ రహీం, సందక శేషు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామ డోర్ నెం.1-172 కాపురస్తుడు జె.కళ్యాణి భర్త సాంబశివరావు గారి సూచనల మేరకు యావన్మందికి తెలియచేయున దేమనగా.

నా క్లయింట్ ది. 6-3-1990న హక్కు విడుదల దస్తావేజు నెం.437/1990రుగా యస్.ఆర్.ఒ. కంకిపాడు ద్వారా హక్కు కలిగిన కంకిపాడు సబ్బిడీ కంకిపాడు మండలము, తెన్నేరు గ్రామమునకు చెందిన డి.నెం.183/3లో 145 గజాలు(చదరపు) చెందిన లింకు డాక్యుమెంట్ ఒరిజనల్ దస్తావేజు నెం.437/1990, యస్.ఆర్.ఒ. కంకిపాడు మరికొన్ని డాక్యుమెంట్స్ తీసుకుని 29-04-2020న నా క్లయింట్ కంకిపాడు నుండి ఆటోలో వెళ్ళుచుండగా పోయినవి. ఆ చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు దస్తావేజులు ఎవరికయినా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ నందు అందచేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజులను ఉవయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన, నా క్లయింట్ తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. సదరు అన్యాక్రాంతములు, నా క్లయింట్‌ని ఏవిధంగా బంధింపచాలరు.

ఉయ్యూరు,
తేది:27-06-2023

ఇట్లు
వీరంకి శివప్రసాద్,
అడ్వకేట్ & నోటరి
శివాలయం రోడ్డు,
ఉయ్యూరు-521165,
సెల్ నెం.9849833249

CHANGE OF NAME

I, **SINGAMSETTY NAGA JOTHI (Old Name),** Resident of D.No. 76-8/4-10, Popuri Vari Street, Bhavanipuram, Vijayawada, NTR District, A.P-520012. My Name has been changed to **ANUMUKONDA HEMA NAGA JOTHI (New Name)** Hereafter my name is known as **ANUMUKONDA HEMA NAGA JOTHI**.

నేడు కృష్ణాజిల్లాలోకి పోలవరం పోరుకేక పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశిస్తుంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో జూన్ 20వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర 11వ రోజు ఏలూరు జిల్లా కలపర్రు వద్ద యాత్రను ముగించుకుని కృష్ణాజిల్లాలో ప్రవేశిస్తుంది. కృష్ణాజిల్లాలోని బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామానికి శనివారం సాయంత్రం ఐదు గంటలకు చేరుకుంటుంది. సిపిఎం బాపులపాడు మండల శాఖ ఘన స్వాగతం పలకుతుంది. సాయంత్రం ఆరు గంటలకు బాపులపాడు మండలం హనుమాన్‌జంక్షన్ ఆంజనేయస్వామిగుడి వద్ద బహిరంగ సభ జరుగనుంది. జూలై 2వ తేదీ ఉదయం 8 గంటలకు హనుమాన్‌జంక్షన్లో బయలుదేరి వీరవల్లి, కోడూరుపాడు, అంపాపురం మీదుగా మధ్యాహ్నం ఒంటిగంటకు ఉంగుటూరు మండలం తేలప్రోలు చేరుకుంటుంది. అంపాపురంలో సిపిఎం ఉంగుటూరు మండల కమిటీ స్వాగతం పలుకుతుంది. మధ్యాహ్నం 3 గంటలకు తేలప్రోలులో యాత్ర మళ్లీ ప్రారంభమవుతుంది. పొట్టిపాడు, ఆత్కూరు, పెద అవుటపల్లి మీదుగా గన్నవరం మండలం చిన అవుటపల్లి మెడికల్ కళాశాల వద్దకు చేరకుంటుంది. అక్కడ సిపిఎం గన్నవరం మండల కమిటీ స్వాగతం పలుకుతుంది. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు గన్నవరం చేరుకుంటుంది. అనంతరం గన్నవరం మూడు బొమ్మల సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. 3వ తేదీ ఉదయం 8 గంటలకు గన్నవరం నుంచి బయలుదేరి వెంకటనరసింహాపురం, పురుషోత్తపట్నం మీదుగా ముస్తాబాద గ్రామానికి చెరుకుంటుంది. మధ్యాహ్నం 12 గంటలకు ముస్తాబాద గ్రామంలో బహిరంగ సభ నిర్వహిస్తారు. అనంతరం ఈ యాత్ర మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరి ఎన్‌టిఆర్ జిల్లా పాయకాపురం మీదుగా విజయవాడ చేరుకుంటుంది. ఈనెల 4వ తేదీ ఉదయం విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో జరిగే బహిరంగ సభతో పాదయాత్ర ముగుస్తుంది.

ORDER 34 RULE 5 CPC AND 151 CPC
FINAL DECREE PETITION NOTICE
IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : GUDIVADA
I.A. 215/2023 IN O.S. 303/2016

Between :
Vattem Narayana, S/o Seetha ramanjaneyulu, Hindu, Aged about 58 years, Business R/o D.No. 211-A, Gudivada, Gudivada Mandal, Krishna District.
.... Petitioner / Plaintiff
And
Bommareddy Srinivasa Rao, S/o Abba Reddy, Hindu, Aged about 56 years, Business, Resident 15th ward, Gudivada, gudivada Mandal, Krishna District
.... Respondent.

యీ నెంబరు దావాలో IA 215/2023 లో Order 34 Rule 5 CPC and 151 CPC ప్రకారం ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేయగా ప్రతివాది / రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం **ది. 14-7-2023** తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు ప్రతివాది / రెస్పాండెంటు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ, పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయటమైనది.

వాయిదా : ది.14-7-2023

గౌరి రాంబాబు,
గుడివాడ అడ్వకేట్ ఫర్ పిటీషనర్ / ప్లెయింటిఫ్
ది.30-6-2023 గుడివాడ.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:AT MYLAVARAM
I.A.No.377/2018 in O.S.No.36/2012

Between:
Kota Krishna Reddy, S/o Peda Jamala Reddy, Hindu, Aged 60 years, Properties R/o Mylavaram Village and Mandal, NTR Dist ...Plaintiff/Petitioner
And
1.Vipparla Sudhakar (died)
2.Vipparla Chandra Leela and other
....Respondents/Defendants
Respondent/Proposed Defendants 3and 4
3.Dr.Vipparla Prathibha,
D/o Late Sudhakar, Hindu, Aged 30 years, Properties R/o 6-8, Mylavaram Village and Mandal, NTR Dist.
4.Vipparla Sujit Praveen,
S/o Late Sudhakar, Hindu, Aged 27 years, Properties R/o 6-8, Mylavaram Village and Mandal, NTR Dist.
(Proposed Defendant 3 and 4)

Please take notice that an Interim Application filed by the Petitioner/Plaintiff under order **XXII RULE 5 AND SEC.151 OF C.P.C, R/W RULE 28 OF C.P.C** for implead the above legal heir of the deceased Vipparla Sudhakar, as Defendant No 2 to 4 also permit the Petitioner/Plaintiff to make necessary consequential amendment in the plaint and the said application is stands posted for your appearance on 03-07-2023 at 10-30 AM and to answer the same.

If no appearance is made on your behalf, by yourself, your pleader, in this application on the date mentioned hereunder, it will be heard and decided in your absence.

//By Order of the Court//

Hearing date:03-07-2023
Mylavaram,
Dated:27-06-2023.

A.D.PRASAD,
Advocate for the Petitioner/Plaintiff.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:AT MYLAVARAM
I.A.No.378/2018 in O.S.No.36/2012

Between:
Kota Krishna Reddy, S/o Peda Jamala Reddy, Hindu, Aged 60 years, Properties R/o Mylavaram Village and Mandal, NTR Dist ...Plaintiff/Petitioner
And
1.Vipparla Sudhakar (died)
2.Vipparla Chandra Leela and other
....Respondents/Defendants
Respondent/Proposed Defendants 3and 4
3.Dr.Vipparla Prathibha,
D/o Late Sudhakar, Hindu, Aged 30 years, Properties R/o 6-8, Mylavaram Village and Mandal, NTR Dist.
4.Vipparla Sujit Praveen,
S/o Late Sudhakar, Hindu, Aged 27 years, Properties R/o 6-8, Mylavaram Village and Mandal, NTR Dist.
(Proposed Defendant 3 and 4)

Please take notice that an Interim Application filed by the Petitioner/Plaintiff under order **XXII RULE 5 AND SEC.151 OF C.P.C, R/W RULE 28 OF C.P.C** for implead the above legal heir of the deceased Vipparla Sudhakar, as Defendant No 2 to 4 also permit the Petitioner/Plaintiff to make necessary consequential amendment in the plaint and the said application is stands posted for your appearance on 03-07-2023 at 10-30 AM and to answer the same.

If no appearance is made on your behalf, by yourself, your pleader, in this application on the date mentioned hereunder, it will be heard and decided in your absence.

//By Order of the Court//

Hearing date:03-07-2023
Mylavaram,
Dated:27-06-2023.

A.D.PRASAD,
Advocate for the Petitioner/Plaintiff.

గన్నవరంలో...

గుడివాడలో...

విద్యుత్ భారాలు ఉపసంహరించాలి

పెనమలూరులో ధర్నాలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు

వామపక్షాల ఆధ్వర్యంలో 14 మండలాల్లో ధర్నాలు, నిరసనలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

అప్పులు తెచ్చుకోవడానికి కేంద్ర విధించిన షరతులన్నింటిని ఆమోదించి విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ భారాలు మోపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు విమర్శించారు. ట్రూ అప్, ఇంధన సర్దుబాటుల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపిన భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని 14 మండలాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ సంస్థల కార్యాలయాల వద్ద శుక్రవారం నిరసనలు జరిగాయి. పెనమలూరు వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు మాట్లాడారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సిపి ప్రభుత్వం నాలుగేళ్లుగా దొడ్డిదారిన ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలు లోడ్ సర్వీసు, అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్ పేరులతో సామాన్యులపై వేలాదికోట్ల రూపాయలు భారాలు మోపిందన్నారు. నూతనంగా అమర్చనున్న స్మార్ట్ మీటర్లతో ఒక్కో వినియోగదారుపై రూ. 13 వేలు భారం పడుతోందన్నారు. స్మార్ట్ మీటర్లు అమర్చిన తర్వాత ప్రతినెలా ఈ భారం సైతం వినియోగదారుల బిల్లుల్లో వస్తుందన్నారు. మరోపక్క రైతులకు ఉచిత విద్యుత్ ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం విధించిన షరతును అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. దీనిలో భాగంగానే వ్యవసాయ విద్యుత్ మోటర్లకు మీటర్లు అమర్చుతోందన్నారు. ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు ఉద్యమిస్తున్నాయన్నారు. ఈ ఉద్యమంలో అందరూ కలిసి రావాలన్నారు. టిడిపి, వైసిపి శ్రేణులు ఈ భారాలపై ఆలోచించాలన్నారు. విద్యుత్ సంస్కరణలపై ప్రతిపక్ష టిడిపి తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పెనమలూరులోని వీధుల్లో తిరిగి సిపిఎం నాయకులు సంతకాలు సేకరించారు. సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ స్టేషన్ అధికారులకు అందించారు. కంకిపాడులో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, గన్నవరంలో సబ్ స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పేద ప్రజలపై భారాలు మోపే విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు సబ్‌స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం కరెంట్ ఆఫీస్‌లో అధికారికి అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలోఉప్పాడ త్రిమూర్తులు, షేక్ కాసిం, ఎస్‌కె మస్తాన్‌వలి, పి.లక్ష్మీనారాయణ, ఎస్‌కె.ఇబ్రహీం, మాధవ, ఎస్‌కె.బాబు, పి.పాతాళలక్ష్మి, పెద్దపూడి శ్రీనివాసరావు, వాటిపల్లి శ్రీరాములు, .వి.సత్యం, పి.పాపారావు, పిల్లి వసంతరావు సిహెచ్ భవాని, దిసరి రమణ, విసం రవణమ్మ, పి సత్యనారాయణ, దిసరి సింహాచలం, స్థానికులు పాల్గొన్నారు. **కంకిపాడు :** విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో కంకిపాడులో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు. మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్‌భారాలు మోపుతున్నాయన్నారు. వాటిని భరించలేక ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలమిటీ సభ్యులు జె.రవి, నాయకులు సిహెచ్‌వి.రెడ్డియ్య, కె.నాంచరయ్య, పి.నాగేశ్వరరావు, వై.జోజి, కె.మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** మండల కేంద్రమైన ఘంటసాలలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావు, వెనిగళ్ల నాగమణి, పరిసే సుబ్రహ్మణ్యేశ్వరావు, కోప్పనాటి నాగేశ్వరావు, సిపిఐ మండల నాయకులు కోదాటి నాగయ్య పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** విద్యుత్ భారాలను వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఏడిఇ కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిపిఐ జిల్లా నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడారు. సిపిఐ పట్టణ నాయకులు వై.ఈశ్వరరావు, సిపిఎం కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, ఎండి. యూనస్, బిఎస్‌ఎన్‌ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎ.ఏడుకొండలు, ఐద్వా పట్టణ నాయకులు కె.సుజాత, బి.భవాని, డి సత్యనారాయణ, సిపిఐ మహిళా నాయకురాలు ఒడుగు రత్నకుమారి, మోదుమూడి నాగరాజు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామపక్షాల నేతలు నిరసన వ్యక్తం చేశారు. వామపక్షాల నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు ఆర్‌సిపి రెడ్డిలు మాట్లాడారు. సిఐటియు కార్యదర్శి లక్ష్మణరావు, రైతు సంఘం కార్యదర్శి నీలం మురళీకష్ణరెడ్డి, ఐద్వా కార్యదర్శి రజిని, వామ పక్ష పార్టీలు, ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఉయ్యూరులో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడారు. ప్రజా సంఘాల జిల్లా నాయకులు కోసూరు శివ నాగేంద్రం, బి.రాజేష్, బాలగంగాధర్, కీర్తి, స్వర్ణ, జగన్నాధ రావు, నాగమణి, గోపాల్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి, సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, అడ్డాడ ప్రసాద్ మాట్లాడారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ ఎఇ సురేష్‌కు అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు నంద్యాల ప్రభు, వెనిగళ్ళ వసంతరావు, బండారు కోటేశ్వరరావు, గోళ్ల సాంబశివరావు, పల్లె సుబ్బారావు, ఘంటసాల ధర్మరాజు, వెంకటేశ్వరరావు, కలపాల దానయ్య, బళ్ళ వెంకటేశ్వరరావు, మహమ్మద్ ఫజు రిల్లా ఖాన్ సిపిఐ నేతలు హనుమాన్ ల సురేంద్రనాథ్ బెనర్జీ, అట్లూరి వెంకటేశ్వరరావు, పెనుమత్స ప్రభాకర్ రావు, పెనుమత్స రాజరత్నం, లంక మల్లి, వాసు తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** లక్ష్మీపురం సెంటర్లో సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు పరుచూరి ధన శ్రీ, సిపిఎం బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడారు. సీనియర్ నాయకులు వంగల రాజు, మండల కమిటీ సభ్యులు పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, మాజేటి పద్మ, నాగిశెట్టి కృష్ణ, నాగిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** విద్యుత్ బారాలు తగ్గించాలని కోరుతూ శుక్రవారం గన్నవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, పెద్దు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం రూరల్

బంటుమిల్లిలో...

ఘంటసాలలో...

కంకిపాడులో...

మాట్లాడుతున్న రఘు

మొవ్వలో...

ఎపి రైతు సంఘం నాయకులకు పోలీసుల నోటీసులు

ఘంటసాల, చల్లపల్లి : రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం విజయవాడలో జరిగే మహా ధర్నాలో పాల్గొనకుండా చేసేందుకు గురువారం రాత్రి చల్లపల్లి పోలీసులు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాకా రామచంద్రరావుకు నోటీసులు అందించారు. విజయవాడలో ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాకు ఏ విధమైన ముందస్తు అనుమతి లేనందున ధర్నాలో పాల్గొని రాదని ఆదేశించారు. పాల్గొంటే చర్యలు తప్పబోవని హెచ్చరించారు.

రోటరీ జిల్లా గవర్నర్‌గా రావూరి వెంకట సుబ్బారావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నగరానికి చెందిన సీనియర్ రొటేరియన్ రావూరి వెంకట సుబ్బారావు (దత్త) రోటరీ క్లబ్ 3020 జిల్లా గవర్నరుగా పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యావేత్తగా, వ్యాపారవేత్తగా నగర ప్రముఖులకు పరిచయం ఉన్న సుబ్బారావు పోలియో నిర్మూలన, ఉచిత వైద్య శిబిరాలు, వద్ధుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలలో ఆరితేరిన సంఘ సేవకులు. ఉన్నత విద్యావేత్తగా ఎంతోమందికి విద్యాభ్యాసపరంగా సహాయం అందించిన ఉదాత్త వ్యక్తి. విరాళాలు సేకరించడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తారని ప్రసిద్ధి. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్య అభ్యసించిన ఆయన మరెంతోమందికి నాణ్యమైన విద్య అందించేందుకు విశేషమైన కషి చేస్తున్నారు. ఒకటిన్నర దశాబ్ద కాలంగా ఆయన రోటరీ క్లబ్ లో ఎన్నో పదవులను అలంకరించి సమాజ సేవ పట్ల తన నిబద్ధత నిరూపించుకున్నారు. జులై 1వ తేదీ నాడు ప్రస్తుత గవర్నర్ విశ్వనాథం భాస్కరరాం నుంచి పదవీ బాధ్యతలు చేపట్లున్నారు. ఎంతో సేవాభావం కలిగిన రావూరి వెంకట సుబ్బారావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల పలువురు రోటరీ క్లబ్ సభ్యులు, జిల్లా కార్యవర్గాలు హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుండి పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల కృష్ణానది తీరమున ప్రసిద్ధ చెందిన పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై నెలకొనియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం నుండి జూలై 4 వరకు పవిత్రోత్సవములు, అగ్నిహెూత్రం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి శిరిపరపు హేమలత దేవి తెలిపారు. ఒకటో తేదీ సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనపూజ, పుణ్యాహ వచనం, మృద్గ్రహణ, అంకురార్పణ, వాస్తుపూజ, వాస్తు హెూమములు, రెండవ తేదీ ఉదయం 7 గంటల నుండి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అగ్నిధ్యాన ఆరాధనలు, అష్టకలశారాధన అభిషేకము శ్రీ వారికీ పవిత్ర ఆరోహణ, సాయంత్రం 6 గంటల నుండి అగ్నిధ్యాన ఆరాధనలు, ప్రధాన హెూమము, వాహనోత్సవము, నాలుగో తేదీ ఉదయం గంటల నుండి విష్వక్సేనపూజ, పుణ్యాహవ చనము, పూర్ణాహుతి, పవిత్ర విసర్జన, శ్రీవారికి శాంతి కళ్యాణము జరుగునని తెలిపారు. ఈ పవిత్రోత్సవ కార్యక్రమములు అన్ని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి ఎల్ ఇందిరాదత్తు అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు.

విద్యుత్ భారాలు ఉపసంహరించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు
- జిల్లావ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసనలు, ఆందోళనలు

విజయవాడలో...

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడలోని వైఎస్ఆర్ విద్యుత్ సౌదా (సిపిడిసిఎల్) కార్యాలయం వద్ద శుక్రవారం వామపక్ష పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యకర్తలు ప్లే కార్డులు చేత బూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ విద్యుత్ భారాలు, చార్జీల తగ్గింపుపై హామీ ఇచ్చి ముఖ్యమంత్రి ప్రజలను మోసగించారన్నారు. దొడ్డి దారిన నాలుగేళ్లలో 20 వేల కోట్ల రూపాయలు పైగా విద్యుత్ భారాలు మోపారనీ, సర్దుబాటు చార్జీల బాదుడు భరించలేని స్థాయికి చేరుకుందన్నారు. కేంద్రంతో జతకట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విద్యుత్ షాకులు ఇస్తోందని, రుణ పరిమితి పెంపుకు కక్కుర్తి పడి, మోడీ సర్కార్ కు లొంగిపోయి జగన్ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను, భారాలను అడ్డగోలుగా అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే 7000 మెగావాట్లు, సోలార్ విద్యుత్ 30 సంవత్సరాలు అందించే భారీ కాంట్రాక్టు అదానీ సంస్థకు కట్టబెట్టేశారన్నారు. ధర్నా అనంతరం సిపిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) శాంతి భరత్ కు విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.తులసీదాసు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ , సిపిఐ నగర కార్యదర్శి జి .కోటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ నాయకులు పోలారి, రామకష్ణ, ఎంసిపిఐ నాయకులు ఖాదర్ బాషా, ఎస్.యు.సి.ఐ నాయకులు సుధీర్, మహిళా నాయకులు కే. శ్రీదేవి, దుర్గాంబ, సిపిఎం నేతలు బోయి సత్యబాబు, బి రమణరావు, పి. కష్ణ, సిపిఐ నాయకులు ఎల్.దుర్గారావు నక్కావీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి- నందిగామ** : విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ గాంధీ సెంటర్ లోని ధర్నా నిర్వహించారు. నందిగామ గాంధీ సెంటర్ లో విద్యుత్ చార్జీలు పెంపుపై సిపిఎం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కే గోపాల్, సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసీం, కర్రి వెంకటేశ్వరరావు, జి.గోపినాయుక్ ,జంగా దమోదర్ ,బి.లాజర్ , షేక్ హస్సన్ ,ఉప్పుతోళ్ళ స్వామి, శ్రీను ,నాగరాజు పుల్లయ్య. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట** : మండలంలోని షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు చిల్లకల్లు గ్రామాల్లో లోని ధర్నా నిర్వహించారు. జగ్గయ్యపేటలోని సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యుత్ విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. సిపిఎం జగ్గయ్యపేట పట్టణ మండల కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ దంతాల వెంకటేశ్వర్లు కాకనబోయిన లింగారావు, దంతాల రాజేశ్వరి, రాంప్రసాద్, శేషు, నాగరాజు, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్, నియోజకవర్గ సిపిఐ నాయకులు జోన్నేబోయిన శ్రీనివాసరావు, అంబోజి శివాజీ, నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, భోగ్యం నాగుల్ను, మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అస్దుల్లా, షేక్ జానీ, శ్రీనివాసరావ్ను, విజయ రాణి, కిషోర్ సానుభూతిపరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు** : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించా లని సిపిఎం, సీపిఐ నాయకులు, కార్య కర్తలు, వినియోగదారులు తిరువూరు లక్ష్మీపురం విద్యుత్ సబ్ స్టేషన్, కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేశా రు. అనంతరం టౌన్ ఎఈకి వినతిప త్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పంతంగి శ్రీనివా సరావు, ఎస్వీ.భద్రం, ఆకుల రవి, మర కాల ఇజ్రాయెల్, బల్లిపర రమేష్, పాకా ల రామకష్ణ, దమ్మాలపాటి శివరామ కష్ణ, సీపీఐ నాయకులు ఎస్.కె.నాగు ల్ మీరా, కొత్తపల్లి సుందరరావు, ఎం. ఉదయ్, ఎస్.కె.సు భాని, ముత్త య్య, మురళీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- పెనుగంచిప్రోలు** : రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ భారాలు తగ్గించాలని కోరుతూ మండల కేంద్రము లోని విద్యుత్ సబ్ స్టే షన్ వద్ద శుక్రవారం సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏ.ఇ పూర్ణ చంద్ర రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు. సిపియం మండల కార్యదర్శి వి.గురవయ్య, సిపిఐ నాయకులు వల్లం కొండ. బ్రాహ్మం, సిపిఐ నాయకులు మాజీ ఎం పిపి. పొన్నం. నరసింహారావు. గడ్డం. శ్రీనివాసరరావు. కటారపు. కన్నయ్య. కొత్తపల్లి. పుల్లయ్య సిపిఎం పార్టీ నాయకులు వి. గురవయ్య., దారా నాగేశ్వరరావు ధనమ్మ, పిడిమర్తి బాబు, అక్కులు.ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం** : స్మార్ట్ మీటర్లతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని వాటి వినియోగాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటీ స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టింది. అనంతరం పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట** : విస్సన్నపేట సబ్స్టేషన్, ఏఈ ఆఫీసు వద్ద సిపిఎం విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, మండల నాయకులు పి.ఏడుకొండలు నక్క చిట్టిబాబు, రంగారావు, ప్రజా సంఘాల నాయకులు ఆకుల శ్రీనివాసరావు, షేక్ బాషా, ఎం.అప్పారావు, సునీల్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో...

జగ్గయ్యపేటలో...

తిరువూరులో...

గంపలగూడెంలో...


పెనుగంచిప్రోలులో..

విస్సన్నపేటలో...

వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు చేసి

సాగునీరు అందించాలి

ప్రజాశక్తి నందిగామ : వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తుల నిర్వహించి రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నందిగామ మండల కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేనినేని శ్రీనివాస్ (నాని) కి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకం కింద 17 వేల ఎకరాలు సాగవుతుందని, ప్రస్తుతం సాగునీరందక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం గత నాలుగు సంవత్సరముల నుండి మరమ్మతులకు నోచుకోక పాడైపోయి ఉన్నదని తెలిపారు. 2018లో అప్పటి ప్రభుత్వం మరమ్మత్తుల నిర్వహణకు 7 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినా నిధులు కేటాయించక పోవడంతో మరమ్మతులు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం స్పందించి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని మరమ్మత్తుల నిర్వహించి నందిగామ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చనుమోలు సైదులు, గుమ్మళ్ళ ఏడుకొండలు, తుమ్మల నాగేశ్వరరావు, రేపాల మోహన్రావు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కీర్తీలాల్స్‌కి మోస్ట్ ప్రిఫర్డ్ అవార్డ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కీర్తీ లాల్స్ జ్యువలరీ షో రూం కి మోస్ట్ ప్రిఫర్డ్ వర్క్స్ 2023 అవార్డ్ లభించిందని సంస్థ క్రియేటివ్ డైరక్టర్ సీమా మెహతా ఒక ప్రకటనలో తెలిపారు. లోతైన పరిశోధన, పరిశ్రమ, వ్యాప్తంగా సమాచార విశ్లేషణ ఆధారంగా ప్రకటిం చారని అన్నారు. ఈ అవార్డ్ ను నటుడు గోవింద,రాజేష్ చందాలు అందచేశారన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జడ్జి

ప్రజాశక్తి-నందిగామ : విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని నందిగామ 16వ అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వి శ్రీనివాసరావు పేర్కొ న్నారు . శుక్రవారం నంది గామ 13వ వార్డులో ఉన్న నెహ్రూ నగర్ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాయ్స్ హాస్టలను జిల్లా జడ్జి వి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు ఉండడం పట్ల జడ్జి శ్రీనివాసరావు సంతప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలని కోరారు. హాస్టల్ పరిసరాలు బాత్రూమ్స్, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ చేయించాలని, సున్నము, బ్లీచింగ్ చెల్లించాలని వార్డెన్ను ఆదేశించారు.

హాస్టల్లో భోజనం పరిశీలిస్తున్న జడ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.